This Question Paper contains 16 printed pages.
(Part - A & Part - B)

Sl.No. 0100028

| પ્રશ્ન પેપરનો સેટ નંબર જેની સામેનું વર્તુળ OMR શીટમાં ઘટ્ટ કરવાનું રહે છે. Set No. of Question Paper circle against which is to be darken in OMR sheet. |
|---|
| **01** |

# 08 (Te)

(MARCH, 2019)

**Part - A : Time : 1 Hour / Marks : 50**
**Part - B : Time : 2 Hours / Marks : 50**

## (Part - A)

## మొదటి విభాగం

*Time : 1 Hour]* *[Maximum Marks : 50*

సూచనలు:

1) పార్ట్ - A లో ఇవ్వబడిన 50 లక్ష్యాత్మక ప్రశ్నలకు తప్పక సమాధానం రాయవలెను.
2) 1 నుండి 50 లక్ష్యాత్మక ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 1 మార్కు ఇవ్వబడినది.
3) ప్రతి ప్రశ్న జాగ్రత్తగా చదివి సరియైన సమాధానాన్ని ఓ.యమ్.ఆర్. షీట్‌లో గుర్తించాలి.
4) మీకు ఇచ్చే ఓ.యమ్.ఆర్. షీట్‌లో (A) O, (B) O, (C) O, (D) O వలే ఉండును. అనగా ఆంగ్ల A, B, C, D ల ప్రక్కన సున్నాలు (O) ఉండును. సరియైన సమాధానం ఉన్న అక్షరం ప్రక్క సున్నాను నల్లగా (●) H.B. పెన్సిల్‌తో లేదా నల్ల పెన్నుతో చేయవలెను.
5) ప్రశ్న పత్రంలో ముద్రించిన సెట్ నంబరు OMR షీట్‌లో ప్రశ్న పత్రం యొక్క కుడివైపున పైభాగములో కేటాయించిన కాలములో వ్రాయవలెను.

1) నేను మూడు రోడ్ల __________ దగ్గర ఉంటాను.

(A) త్రోవ (B) కలిసేచోట
(C) దారి (D) అతకడం

2) నీ __________ చదువు పై పెట్టాలి.

(A) దృష్టి (B) కోరిక
(C) లక్ష్యం (D) శ్రద్ధ

3) మహారాజు గారు __________ తీశారు.

(A) తుపాకి

(B) కత్తి

(C) విల్లు

(D) డాలు

4) సామాన్య ప్రజలను ఉర్దూలో __________ అంటారు.

(A) అవాయ్

(B) ఆమ్

(C) ఖాస్

(D) ఖవాస్

5) సిటీ అంటే __________.

(A) పల్లె

(B) ఊరు

(C) నగరం

(D) సీమ

6) ప్రపంచంలోని లిఖిత రాజ్యాంగాలన్నింటిలో పెద్దదైన రాజ్యాంగం ఏ దేశం.

(A) అమెరికా

(B) చైనా

(C) భారతదేశం

(D) జపాన్

7) భాగవతం ఎవరికి అంకితం.

(A) రావణుడు

(B) శ్రీరాముడు

(C) పోతన

(D) భరతుడు

8) పేదలందరికి అందుబాటులోకి రావల్సింది

(A) డబ్బు

(B) చదువు

(C) న్యాయం

(D) అన్యాయం

9) వేదములను విభజించిన వాడు

(A) వేదకర్త

(B) వేదవ్యాసుడు

(C) భవాని

(D) అన్నపూర్ణ

10) పురాణము తెలిసిన వాడు

(A) పౌరాణికుడు

(B) శాస్త్రజ్ఞుడు

(C) విద్వాంసుడు

(D) మతస్థుడు

11) మీ __________ లో నేను కూర్చుంటాను.

(A) బాది

(B) పంక్తి

(C) పందిరి

(D) పంతి

12) కారం తింటే __________ చుర్రు మంటుంది.

(A) నోరు

(B) నాలుక

(C) శిరస్సు

(D) ముక్కు

13) నేను చెప్పింది నీ __________ లోనికి ఎక్కదా?

(A) మనస్సు

(B) గుండె

(C) చెవి

(D) ముఖం

14) వినాయకుడి బొమ్మ తయారికి __________ తెచ్చాను.

(A) పత్రి

(B) రంగు

(C) పూజా వస్తువు

(D) బంకమన్ను

15) త్రాగడానికి సైతం నీరు దొరకక ప్రజలు __________ పాలయ్యారు.

(A) కష్టాలు

(B) నష్టాలు

(C) అవస్థలు

(D) అప్పుల

16) __________ నకు తిలకమే అలంకారము.

(A) ముఖము

(B) కాళ్ళు

(C) చేతులు

(D) పాదాలు

17) శిరస్సును __________ అంటారు.

(A) తల

(B) జుట్టు

(C) జడ

(D) మెదడు

18) అడవి జంతువులను బెదిరించాలంటే __________ వాయించాలి.

(A) డోలు వాద్యాలు

(B) బోనులు

(C) చప్పట్లు

(D) బాకాలు

19) మా నగరం పార్కులో __________ రెండున్నాయి.

(A) క్రీడా సరస్సులు

(B) పొంటెన్లు

(C) బొమ్మలు

(D) స్తంభాలు

20) సీత, గీతలు జాతరలో __________ కొన్నారు.

(A) బొమ్మలు

(B) బట్టలు

(C) గాజులు

(D) గజ్జెలు

21) పూజ చేసేటప్పుడు ఇంటిని __________తో శుద్ధి చేయాలి.

(A) పసుపు

(B) ఆవుపాలు

(C) ఆవుపేడ

(D) కారం

22) భవుని భార్య __________.

(A) పార్వతి

(B) భవాని

(C) శంకిని

(D) వాణి

23) భగీరథునిచే తీసికొని రాబడింది __________.

(A) భాగీరథి

(B) బ్రహ్మపుత్ర

(C) గోదావరి

(D) గంగ

24) మూడు కన్నులు కలవాడు __________.

(A) ముక్కంటి

(B) పంచకంటి

(C) ఒక్కంటి

(D) ద్వికంటి

25) ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణ __________.

(A) కలిసింది

(B) మిగిలింది

(C) పారింది

(D) దూకింది

26) ఆకాశములో ఉరుములతో పాటు __________ కాంతులు కనిపిస్తున్నాయి.

(A) మేఘము

(B) మెరుపు

(C) వెన్నెల

(D) పిడుగు

27) విద్యుచ్ఛక్తి ___________ మీది నుండి పడ్డాడు.

(A) స్తంభము

(B) కందము

(C) బండ

(D) బొంగు

28) తెలంగాణ ___________ మృదు మధురమైనది.

(A) భాష

(B) కథ

(C) బాధ

(D) విభాస

29) మునులు మోసిన పల్లకిలో ఇంద్రుడు వచ్చాడు.

గీత గీసిన ప్రకృతి పదానికి వికృతి రాయండి.

(A) పలకి

(B) మేనా

(C) పాలకి

(D) పల్యంకిక

30) ఎడారి దిబ్బలను దున్నడం ఎందుకు?

(A) ఎత్తు

(B) గుట్ట

(C) ద్వీపము

(D) దీపి

31) సఖ్యత అనగా ___________.

(A) విరోధం

(B) స్నేహం

(C) తగవు

(D) పైన పేర్కొన్నవి ఏవీ లేవు

32) తెలంగాణ <u>పోరాటం</u> కేంద్రాన్ని కదిలించింది. గీత గీసిన పదానికి పర్యాయ పదం రాయండి.

(A) ప్రయత్నం / యుద్ధం
(B) యుద్ధం / సమరం
(C) సంస్కరణ / భాగం
(D) సంస్కృతి / తగవు

33) దేవుణ్ణి <u>ఏనుగు</u> పై ఊరేగిస్తున్నారు. గీత గీసిన పదానికి పర్యాయ పదం రాయండి.

(A) గజము / కరి
(B) గజము / సింహం
(C) గజము / వానరం
(D) గజము / శుంకము

34) మీ కరములతో నన్ను ఆశీర్వదించండి. (నానార్థాలు రాయండి).

(A) చేయి / ఏనుగు
(B) చేయి / తొండము
(C) చేయి / కాలు
(D) చేయి / తల

35) <u>రాజులు</u> రాజ్యాన్ని పాలిస్తారు. గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.

(A) ప్రభువు / పాలకుడు
(B) చంద్రుడు / ప్రభువు
(C) ప్రభువు / దేవుడు
(D) ప్రభువు / విష్ణువు

36) మూడడుగులచే భూమిని కొలిచినవాడు. వ్యుత్పత్త్యర్థాలకు సరైన పదం గుర్తించండి.

(A) ఇంద్రుడు
(B) శివుడు
(C) త్రివిక్రముడు
(D) బ్రహ్మ

37) తిథి నియమాలు లేకుండా భోజన సమయానికి వచ్చేవాడు. (వ్యుత్పత్త్యర్థాలకు సరైన పదం రాయండి).

(A) అతిథి

(B) అభ్యాగతి

(C) భోజనార్థి

(D) బిక్షార్థి

38) మా నాన్న గార్కి చాత్రులు సన్మానం చేశారు. గీత గీసిన పదానికి అర్థం రాయండి.

(A) గురువులు

(B) శిష్యులు

(C) గ్రామస్థులు

(D) విద్యార్థులు

39) మేము పోషాకులు కోసం విజయవాడ బజారుకు వెళ్ళాము. (అర్థం) రాయుము.

(A) పెళ్ళిబట్టలు

(B) బంగారు వస్తువులు

(C) మందులు

(D) చీరలు

40) కోసల దేశానికి రాజు ________.

(A) దశరథ మహారాజు

(B) రాముడు

(C) భీముడు

(D) రావణుడు

41) దశకంఠుడు ఏ సమాసం __________.

(A) బహువ్రీహి

(B) ద్వంద్వ

(C) షష్టీతత్పురుష

(D) ద్విగు

42) దాన శీలము పాఠం యొక్క కవి పేరు.

(A) గూడూరి సీతారం

(B) శ్రీనాథుడు

(C) బమ్మెర పోతన

(D) రామారావు

43) కమలాప్తుడు అనగా __________.

(A) చంద్రుడు

(B) సూర్యుడు

(C) ఇంద్రుడు

(D) భూమి

44) సుమతీ శతక కవి పేరు __________.

(A) దూర్జటి

(B) బద్దెన

(C) మారద వెంకయ్య

(D) శ్రీనాథుడు

45) సర్వేశ్వరా సంధి నామము __________.

(A) ఉత్వ సంధి

(B) త్రిక సంధి

(C) గుణ సంధి

(D) సవర్ణదీర్ఘ సంధి

46) రావణుని పెద్ద కుమారుడు __________.

(A) జంబుమాలి
(B) అతికాయుడు
(C) ప్రహస్తుడు
(D) ఇంద్రజిత్తు

47) రామాయణంలోని శ్లోకాల సంఖ్య __________.

(A) 25 వేలు
(B) 27 వేలు
(C) 24 వేలు
(D) 20 వేలు

48) సర్వేశ్వర శతకం రచయిత

(A) దూర్జటి
(B) కంచెర్ల గోపన్న
(C) అన్నమయ్య
(D) లక్ష్మి నరసింహాశర్మ

49) యోగ విధాలు ఎన్ని __________.

(A) 5
(B) 6
(C) 8
(D) 7

50) శ్రీరాముని తల్లి __________.

(A) కౌసల్య
(B) సుమిత్ర
(C) మందర
(D) కైకేయి

# 08 (Te)

(MARCH, 2019)

## (Part - B)

## రెండవ విభాగం

*Time : 2 Hours]* *[Maximum Marks : 50*

సూచనలు :

1) చేతి వ్రాత స్పష్టంగా వ్రాయవలెను.
2) పార్ట్ - B లో నాలుగు ఉప విభాగాలున్నాయి మరియు 1 నుండి 18 ప్రశ్నలు ఉన్నవి.
3) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయవలెను. అంతర్గతంగా 'ఎంపిక విధానం' ఇవ్వబడింది.
4) ప్రతి ప్రశ్నకు గల మార్కులు వాటి ప్రక్కనే వేసి ఉన్నవి.
5) ప్రతి విభాగము క్రొత్త పేజీలో మొదలు పెట్టవలెను.
6) క్రమానుసారంగా వ్రాయవలెను.

## ఉప విభాగం - I

■ క్రింద ఇవ్వబడిన ప్రతి ప్రశ్నకు 5 లేక 6 వాక్యాలలో సమాధానం రాయుము. [8]

1) అందరూ నగరాల్లో జీవించాలని ఎందుకు అనుకుంటారు?

2) మంచి పంటలు పండటానికి రైతు చేసే శ్రమ ఎలాంటిదో వివరించండి.

3) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చరిత్రలో అద్భుతమయిన ఘట్టంగా ఎందుకు అనుకుంటారు?

4) ఆడిన మాట తప్పగూడదు ఎందుకు?

■ ఈ క్రింది వానిని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి. [2]

5) "నన్ను క్షమించు" రాజు తన మిత్రునితో అన్నాడు?

6) ప్రధానోపాధ్యాయుడు చెప్పినట్లు చేస్తామని పిల్లలు అన్నారు.

■ **ఈ క్రింది సంశ్లిష్ట వాక్యాన్ని సామాన్య వాక్యాలుగా విడదీసి రాయండి.** **[2]**

7) విమల వంట చేస్తూ పాటలు వింటుంది.

## ఉప విభాగం - II

■ **ఈ క్రింది ప్రశ్నలకు 3 లేక 4 వాక్యాలలో సమాధానం రాయుము.** **[6]**

8) చదువు వల్ల కలిగే లాభాలు రాయండి.

9) నాటి పత్రిక సంపాదకులు ఏ పనులు చేసేవారు?

10) మన పేరు శాశ్వతంగా నిలవాలంటే ఏం చేయాలి?

■ **ఈ క్రింది ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాలలో సమాధానం రాయుము.** **[4]**

11) మిత్రుల సహాయం ఎన్ని విధాలుగా ఉంటుంది?

12) కవి దృష్టిలో నిజమైన ఘనుడెవరు?

13) క్రింది పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **[3]**

తన కోపమే తన శత్రువు
తన శాంతమే తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమే స్వర్గంబు
తన దుఃఖమే నరకంబు తథ్యము సుమతీ!

ప్రశ్నలు:

1) ఏది శత్రువు లాంటిది?
2) దుఃఖము దేనితో సమానము?
3) దయ ఎలాంటిది?

## ఉప విభాగం - III

14) ఈ క్రింది అపరిచిత గద్యమును చదివి క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానం రాయండి. [5]

"ఆశ్వయుజమాస మహాలయ అమావాస్య" రోజు దీపావళి పండుగ జరుపుకుంటారు. పిల్లలు, పెద్దలు ఎంతో సంబరంగా జరుపుకొనే పండుగ దీపావళి. టపాకాయలు కాల్చడం ఈ పండుగ ప్రత్యేకత. నరకాసురునిపై విజయానికి సంకేతంగా ప్రజలు బాణసంచా కాలుస్తారు. పూర్వం హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు అనే ఇద్దరు రాక్షసులు అన్నదమ్ములు. ఒక నాడు హిరణ్యాక్షుడు భూదేవిని అపహరించగా విష్ణుమూర్తి వరాహ అవతారం ఎత్తి హిరణ్యాక్షున్ని సంహరించి భూదేవిని విడిపించాడు. ఆ సమయంలో నరకాసురుడు పుట్టి అనేక దుష్టకార్యాలు చేసేవాడు. శ్రీకృష్ణుడు సత్యభామతో కూడి నరకాసురునితో యుద్ధం చేసి విజయం పొందుతాడు. ఆ సంబరంలో ఈ నాటికి దీపావళి పండుగ జరుపుకుంటున్నాం. ఈ పండుగ రోజు కొత్త అల్లుళ్ళకి, కూతుర్లకి బట్టలు, బహుమతులు ఇవ్వడం సంప్రదాయం.

వర్షాకాలంలో వర్షాలకు నదులు చెరువులు నిండి మురికి గుంటలలోనికి నీరు చేరడం వల్ల దోమలు క్రిమి కీటకాలు ఎక్కువ అవుతాయి. టపాకాయలు కాల్చడం వల్ల వాటి పొగకు క్రిములు నశిస్తాయి. ఈ విధంగా మనకు మేలు జరుగుతుంది.

<u>ప్రశ్నలు</u>:

1) దీపావళి పండుగ ప్రత్యేకత ఏమిటి?

2) భూదేవిని అపహరించిన రాక్షసుడు ఎవరు?

3) శ్రీకృష్ణుడు ఎవరితో కూడి నరకాసురుని చంపాడు?

4) టపాకాయల పొగల వల్ల ఏమి నశిస్తాయి?

5) విష్ణుమూర్తి ఏ అవతారం ఎత్తాడు?

(లేదా)

పై పేరాగ్రాఫ్‌ను $\frac{1}{3}$ వ వంతుకు కుదించి రాయండి. మరియు చక్కటి శీర్షికను ఎంపిక చేయండి.

15) మంచి పుస్తకాన్ని గురించి మిత్రునికి (ఇ-మెయిల్) చేయండి. [3]

(లేదా)

మీరు జరుపుకున్న గురుపూజోత్సవం గురించి అమ్మ నాన్నకు లేఖ రాయండి.

16) స్వచ్ఛ భారత్‌ను అందరు అనుసరించాలని అనుకొంటు డైరీ (దినచర్య) రాయుము. [5]

(లేదా)

నగరంలో మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి పత్రికా సంపాదకునికి ధరఖాస్తు రాయాలంటూ ఒక నివేదిక రాయుము.

## ఉప విభాగం - IV

17) మీ వాడలో ఎక్కువైన దోమల బాధను నివారించటానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారికి లేఖ రాయుము. [4]

18) క్రింద ఇచ్చిన విషయాలలో ఒక దాని గురించి 200 పదాలకు మించకుండా ఒక వ్యాసం రాయుము. [8]

1) గ్రంథాలయం.

2) నీటి సంరక్షణ.

3) కంప్యూటర్

✦✦✦✦